పదేండ్లలో ఒక్క ఉద్యోగమైన ఇచ్చారా..

- మాది ప్రజా పాలన.. డిక్టేటర్ పాలన చేయలేం..
- అచ్చంపేటను టూరిజం హబ్‌గా మారుస్తాం
- ఉమామహేశ్వర క్షేత్రాన్ని అభివృద్ధి పరుస్తాం
- దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ
- అట్టహాసంగా ఉమామహేశ్వర ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

మాట్లాడుతున్న దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ

మంత్రి కొండా సురేఖను సన్మానిస్తున్న దృశ్యం

అచ్చంపేట, అక్టోబర్ 07 ప్రభాతవార్త: గత పదేండ్లలో కొనసాగిన రాజకీయ, కుటుంబ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, కల్వకుంట్ల కుటుంబ డిక్టేటర్ పాలనను అంతమొందించాలనే ఆలోచనతో ఓటు అనే ఆయుధంతో కల్వకుంట్ల కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారని దేవాదాయ, అటవీశాఖ మాత్యులు కొండా సురేఖ దుయ్యబట్టారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉమా మహేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి దేవాదాయ, అటవీ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. చైర్మన్‌గా బీరం మాధవరెడ్డితో పాటు డైరెక్టర్లచే ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు.ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కల్వకుంట్ల డిక్టేటర్ పాలన చేయలేని, ప్రజల కోసమే కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన నియోజకవర్గంలో ఆడపిల్లలకు పెండ్లిలు చేసిన తల్లిదండ్రులు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ధరఖాస్తు చేసుకున్న వారికి సంతకాలు పెట్టకపోవడంతో నేటికి చెక్కులు అందడం లేదని, అలాంటి దుర్మార్గమైన పాలనలో పదేండ్లు తెలంగాణ ప్రజలు నరకయాతన చూశారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నల్ల మల్ల ప్రాంతంలో ఉన్న అటవీ ప్రాంతాన్ని అటవీ శాఖ అధికారులు, జిల్లా మంత్రులతో కలిసి పరిశీలించి టూరిజం హబ్‌గా మార్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ముందుకు సాగుతామని మంత్రి పేర్కొన్నారు.శ్రీశైలానికి ఉత్తరద్వారమైన ఉమా మహేశ్వర క్షేత్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పర్యాటక కేంద్రంగా మారుస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ పాలనలో అప్పుల కూబిలో కూరుకుపోయి నేడు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని మంత్రి గుర్తు చేశారు. ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతామని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రాష్ట్ర అభివృద్ధి కోసం సలహాలు, సూచనలు చేయాలి కానీ ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా ప్రతి కార్యకర్త ముందుకు రావాలని మంత్రి సూచించారు. బీఆర్ఎస్ అభూత కల్పనకు మోసపోకుండా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అండగానిలబడాలని మంత్రి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి అండదండ, బలం బలహీనత అని,పార్టీ సిద్ధాంతాలకు లోబడి రానున్న లోకల్‌బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గెలిపించాలని మంత్రి సూచించారు. అంతకు ముందు ఉమా మహేశ్వర దేవాలయంలో మంత్రి కొండా సురేఖ ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో మంత్రిని శాలువాలతో సన్మానించి పట్టువస్త్రాలను సమర్పించారు.

లబ్ధిదారులకు మహాలక్ష్మి పథకం ప్రాసిడింగులు అందజేత...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీల అమలు కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచితంగా 500లకే గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ కాపీలను మంత్రి సురేఖ అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 6 గ్యారెంటీలను అమలు పరుస్తూ రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రుణమాఫీ పథకాలను అమలు పరుస్తూ ముందుకు సాగుతుందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట ఆర్డీఓ మాధవి, మార్కండేయ ఆలయ కమిటీ సభ్యులు కోట కిశోర్, ఉమా మహేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ కమిటీచే ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి కొండా సురేఖ

మహిళలకు ప్రాసిడింగ్ కాపీలు అందజేస్తున్న మంత్రి

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

రుణమాఫీపై స్పెషల్ డ్రైవ్

- గ్రామాల్లో చాటింపు వేయించండి
- వ్యవసాయాధికారులకు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆదేశం

జడ్చర్ల,అక్టోబరు 07 ప్రభాతవార్త : అర్హత కలిగిన ప్రతి రైతుకూ రుణమాఫీ చేయడానికి వీలుగా జడ్చర్ల నియోజకవర్గంలో పది రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. రుణమాఫీకి ఆటంకాలుగా మారిన ఫ్యామిలీ మ్యాపింగ్, ఆధార్ మిస్ మ్యాచింగ్‌లతో పాటుగా రూ. 2 లక్షలకు పైగా రుణాలు కలిగిన ప్రతి రైతును కలిసి వారి వివరాలు సేకరించాలని కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన వ్యవసాయాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 26,662 మంది రైతులకు రూ. 207 కోట్ల రుణాలను ఇప్పటివరకు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. అయితే ఫ్యామిలీ మ్యాపింగ్, ఆధార్ కార్డుల్లో తప్పులు దొర్లడం లాంటి కారణాలతో అర్హత కలిగిన రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్న ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. రుణమాఫీ కోసం వ్యవసాయాధికారులు చేయాల్సినఫ్యామిలీ మ్యాపింగ్ ప్రక్రియ మొత్తం 5వేల కుటుంబాలకు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 3వేల కుటుంబాలకు మాత్రమే మ్యాపింగ్ చేయడం జరిగిందని,ఇంకా దాదాపు రెండువేల కుటుంబాలకు మ్యాపింగ్ చేయాల్సి ఉందని అనిరుధ్‌రెడ్డి చెప్పారు. ఆధార్‌లో తప్పులు దొర్లడం, కాంటాక్ట్ నంబర్లు అందుబాటులో లేకపోవడం కారణంగా ఫ్యామిలీ మ్యాపింగ్‌లో ఆలస్యం జరుగుతోందని, అలాగే దీనికి సంబంధించిన యాప్‌లో ఉన్న లోపాల కారణంగా కూడా మరికొంత ఆలస్యమౌతుందని వ్యవసాయాధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. రూ. 2 లక్షలకు పైగా రుణాలు కలిగిన రైతులు రూ. 2 లక్షలకు పైబడి ఉన్న అదనపు మొత్తాలను చెల్లిస్తే రూ. 2 లక్షల రుణమాఫీని విడతల వారిగా చేయించే బాధ్యత తనదేనని స్పష్టంచేశారు. ఉదండాపూర్, వల్లూరు గ్రామాల్లో రైతులకు సంబంధించిన భూములను ప్రభుత్వం రిజర్వాయర్ కోసం తీసుకున్న కారణంగా వారి వద్ద కూడా పాస్ పుస్తకాలు లేవన్నారు. అయితే పాస్‌పుస్తకాలు లేని కారణంగా కూడా రుణమాఫీ జరగడం లేదని వివరించారు. 8వ తేదీ మంగళవారం నుంచి 10 రోజుల పాటు అన్ని గ్రామాల్లో దీనిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. దీనిలో భాగంగా ప్రతి గ్రామంలోనూ చాటింపు వేయించి రైతులందరికీ సమాచారం ఇవ్వాలని కోరారు. తన నియోజకవర్గంలో అర్హత ఉండి కూడా రుణమాఫీ జరగని రైతుల సంఖ్యపై స్పష్టత వస్తే తాను ఈ విషయంగా డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి -మిగతా4లో..

వ్యవసాయాధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

రేపు డీఎస్సీ నియామక పత్రాలు

- ఎల్బీ స్టేడియంలో అందజేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 243 మంది ఎంపిక
- 6 బస్సుల్లో హైదరాబాద్‌కు తరలింపు
- ఏర్పాట్లపై కలెక్టర్ విజయేంద్ర బోయి సమీక్ష

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్7, ప్రభాతవార్త: డీఎస్సీ అభ్యర్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రోజు వచ్చేసింది..ఎట్టకేలకు డీఎస్సీ ఫైనల్ అభ్యర్థుల జాబితా సిద్ధమైంది. ఈమేరకు 1ః1 నిష్పత్తి ప్రాతిపదిక ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఇప్పటికే డీఈవో వెబ్ సైట్లో ఉంచగా ఎంపికైన అభ్యర్థులకు సమాచారం అందించారు. ఈనెల 9న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలుఅందజేయనున్నారు. ఈమేరకు ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కేంద్రాల నుంచి నేరుగా ఎల్బీ స్టేడియం చేరుకు నేలా బస్సులను ఏర్పాటు చేయగా ప్రతి బస్సుకు ఒక పోలీస్ అధికారి, ఇతర సిబ్బందిని ఏర్పాటు చేసి వారికి భోజన, తాగునీటి వసతి కల్పించనున్నారు. దీంతో ఎంపికై అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 243మంది ఎంపిక: మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 243 పోస్టులు నోటిపై చేయగా 243 మందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు. ఈమేరకు ఏర్పాట్లపై కలెక్టరేట్ ఆమె సమీక్ష నిర్వహించారు. ఎంపికైన 243 మంది ఎల్బీ స్టేడియంలో సీఎం చేతులమీదుగా నియామకపత్రాలు అందుకోనున్నారు.ఈమేరకు 9న ఉదయం 8గంటలకు మహబూబ్‌నగర్ బాలురజూనియర్ కళాశాలలో రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు.6ప్రత్యేక బస్సుల ద్వారా హైదరాబాద్‌కు తరలించనున్నట్లువెల్లడించారు.వారికి భోజనం,డిన్నర్,తాగునీరు, ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి బస్సుల్లో మండల విద్యాధికారి,వైద్య ఆరోగ్య శాఖ నుంచి ఏఎన్ఎం, పోలీస్,సీఆర్‌పీ, ఆర్ఐ,ఆఫీస్ సబార్డినేట్‌లు సహాయంగాఉంటారని తెలిపారు.కార్యక్రమంలో అదనపుకలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఏఎస్పీ రాములు, డీఈవో రవీందర్, డీఎంహెచ్‌వో పద్మ,ఆర్‌డీవో నవీన్ పాల్గొన్నారు.

కుటుంబ సర్వే వివరాలు ఆన్‌లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 07 ప్రభాతవార్త : ఫైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న తెలంగాణ కుటుంబ సర్వే వివరాలు ఆన్‌లైలో జాగ్రత్తగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో కుటుంబ సర్వే బృంద సభ్యులతో సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఫైలెట్ ప్రాజెక్టుగా వనపర్తి మున్సిపాలిటీ లోని 10వ వార్డు, మండలములోని అంజనగిరి గ్రామాల సర్వే పూర్తి అయినట్లు తెలిపారు. అంజనగిరిలో 223 కుటుంబాలు, మున్సిపాలిటీ లోని 10వ వార్డులో 771 కుటుంబాలు సర్వే పూర్తి అయినట్లు మున్సిపల్ కమిషనర్ వివరించారు. స్పందించిన కలెక్టర్ సేకరించిన వివరాలు ఆన్లైన్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని, ఫోటోలు ఎవరికి వారివి జాగ్రత్తగా నమోదు చేయ్యాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలు నమోదు చేశాక ర్యాండముగా చెక్ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, తహశీల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల అక్టోబర్ 7 ప్రభాతవార్త: ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగు ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 35 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, నర్సింగురావు, లతో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇది ప్రజల ప్రభుత్వం

- ప్రజలు మార్పుకోరి ఎన్నుకున్న ప్రభుత్వం
- దసరా కానుకగా నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు
- ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్‌కు 4వేల ఇందిరమ్మ ఇండ్లు
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

కల్వకుర్తి, అక్టోబర్ 07 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో మార్పు ప్రారంభమైంది. ఇందిరమ్మ రాజ్య స్థాపన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రేవంత్ సర్కార్ ముందుకెళ్తోంది. కష్టాలు ఎన్నొచ్చిన ప్రజల పక్షాన నిలుస్తాం. ..అనునిత్యం ప్రజా సంక్షేమం, అభి వృద్ధి కోసం పాటు పడుతాం. ఇందిరమ్మ రాజ్యంతోనే మార్పు సాధ్యమవుతోందని, నిరుద్యోగులకు, రైతులకు, బలహీన వర్గాలకు వ్యూహాత్మకంగా పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని కడ్తాల్, వెల్దండ, కల్వకుర్తి మున్సిపాలిటీతో పాటు సిలార్‌పల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలను ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్,ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘు నాథ్‌లతో కలిసిరాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూఈ ఆర్థిక సంవత్సరం అత్యాధునిక వసతులతో ఆర్డీఓ కార్యాలయాన్ని నిర్మించి ప్రారంభిస్తామన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల్లో 5 పూర్తి చేశామని, మిగిలినవి చిత్తశుద్ధితో పూర్తి చేస్తామన్నారు.రైతు రుణమాఫీకి అవసరమైన రూ.31వేలకోట్లతో పాటు అదనంగా 500కోట్లు ఇవ్వ డానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి డిజిటల్ గుర్తింపు కార్డులను, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా ఉపయోగపడుతాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని, అర్హులైన వారికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామన్నారు. నిరుద్యోగ యువకులకే పలు నోటిఫికేషన్లు విడుదల చేశామని, భవిష్యత్తులో కూడా నోటిఫికేషన్లు విడుదల చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగ లేకున్న రాష్ట్ర ప్రజలకు మేలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనిచేస్తుందని, ఎన్ని కష్టాలు వచ్చిన ప్రజలకు మేలు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తామని, నిరుద్యోగ యువతకు 61వెయ్యి ఉద్యోగాలు ఇచ్చామని, భవిష్యత్తులో కూడా మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి గత పర్యటనలో ఇచ్చిన హామీలను నేరవేర్చడానికి కల్వకుర్తిలో రూ.44 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వేల మంది విద్యార్థులతో అత్యాధునిక తరగతి గదులతో విశాలమైన వాతావరణంలో ఆహ్లాదకరంగా ఉండే విధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నెలకొల్పాతామన్నారు.ఇప్పటి వరకు రూ.18వేల కోట్ల రైతుల రుణమాఫీకి విడుదల చేశామన్నారు. త్వరలోనే రూ.13వేల కోట్లను రైతు రుణమాఫీకి విడుదల చేస్తామని.ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం ఎళ్లవేళలా ముందుంటుందని, ఇది పేదల ప్రభుత్వమని మంత్రి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రతి -మిగతా4లో..

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ప్రపంచ నలుమూలలకు తెలంగాణ సంస్కృతి

- అమెరికాలో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి

బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 7, ప్రభాతవార్తః తెలంగాణ సంస్కృతి ప్రపంచ నలుమూలలకు ప్రతిబింబించేలా పండుగలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. అమెరికా పర్యటనలో భాగంగా వర్జీనియా నగరం, వాషింగ్టన్ నగరాల్లో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్,వాషింగ్టన్ డీసీచాప్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాల్లో ఆయన పాల్గొన్నారు. అష్బర్న్ ఇండిపెండెన్స్ హైస్కూల్‌లో ఆడిటోరియంలో నిర్వహించిన మెగా ఈవెంట్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన 7వేలకు పైగా ప్రవాస భారతీయులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొనం సంతోషంగా ఉందన్నారు. సాహూహికంగా ఆడుతూ, పాడుతూ, కోలాటాలు, నృత్యాలతో ఆడిటోరియం సందడిగా మారింది.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

నారాయణపేట టౌన్,అక్టోబరు 07 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 7 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్ట ప్రకారం పరిశీలించాల్సిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు.2 ఫిర్యాదులు ఫ్యామిలీ గొడవలకు సంబంధించినవి కాగా, ఒక్క ఫిర్యాదు సైబర్ క్రైమ్‌కు సంబంధించి, ఒక ఫిర్యాదు దబ్బులు తీసుకుని మోసం చేశాడని,3 ఫిర్యాదులు భూములకు సంబంధించి రావడం జరిగింది. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930కి కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

ప్రజావాణి ద్వార బాధితులకు భరోసాను కల్పిస్తాం : జిల్లా ఎస్పీ

వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 07 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా సోమవారం నాడు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 17 మంది ఫిర్యాదులదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే భరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ప్రజావాణిలో మొత్తం 17 ఫిర్యాదులు 9, భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 1,కుటుంబ తగదాల ఫిర్యాదులు 7, పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- ఇబ్రహింబాద్ హేమసముద్రం చెరువులో ఉచిత చేప పిల్లల విడుదల
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు07 ప్రభాతవార్త: మత్స్యకారుల అభ్యున్నతికి వివిధ సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని, హన్వాడ మండలంలోని, ఇబ్రహీంబాద్ గ్రామంలోని హేమా సముద్రంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి హేమసముద్రం చెరువులో చేపపిల్లలను వదిలి మాట్లాడుతూ దసరా పండగ ముందుగా, మత్స్యకారుల సంక్షేమం కోసం ఈ గ్రామంలోని హేమ సముద్రం చెరువులో చేపపిల్లలను వదలడం శుభసూచకం, సంతోషదాయకం అని అన్నారు. గ్రామ పెద్దలు చెప్పిన పలు సమస్యల నుఇప్పటివరకే ఇరిగేషన్ మంత్రికి చెప్పడం జరిగిందని హేమ సముద్రం ట్యాంక్ బండ్ కూడా ఏ విధంగా ఇబ్బందులు లేకుండా మరమ్మతులు చేసుకుందామని ఆయన చెప్పారు. హేమసముద్రం వైశాల్యం పెంచుకుని, ఎక్కువ నీటిని నిల్వ ఉంచుకునే విధంగా ప్రయత్నం చేద్దామని ఆయన స్పష్టం చేశారు. మత్స్యకారులను కడుపులో పెట్టుకుని అందరినీ ఈ ప్రభుత్వం చూసుకుంటుందని ఆయన చెప్పారు. మీ సమస్యలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతిఒక్కరూ విధిగా ఆరోగ్య భీమా తీసుకోవాలని, ఆరోగ్య భీమాను ప్రతి ఒక్కరికి ఇప్పించాలని యువతకు సూచించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఈ రోజు హేమసముద్రం చెరువులో 99 వేల చేపపిల్లలు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.గ్రామస్తుల దృష్టికి తీసుకువచ్చిన హేమ సముద్రం చెరువుకు సంబంధించి జంగిల్ క్లియరెన్స్ తదితర విషయాలపైసాగు నీటిశాఖ అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో ఫిషరీస్ ఎడిరాధా రోహిణి,మత్స్యకారుల సంఘంజిల్లా అధ్యక్షులు గంజి ఆంజనేయులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్,మండల తహసీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపిడిఓ యశోద, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్యయాదవ్, గ్రామ సంఘం అధ్యక్షులు వెంకట్రాములు,మాజీ ఎంపిటిసి వన్నాడఅంజన్న, రాంచంద్రయ్య, యాదిరెడ్డి, సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 07 ప్రభాతవార్త: ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్క రించాలి అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. కలెక్టరేట్ ప్రజా వాణి ఫిర్యాదులతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయ ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా మంత్రి వర్యుల ప్రజావాణి ఫిర్యాదులు వస్తున్నాయని వాటన్నింటినీ సకాలంలో పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. రెవెన్యూ లో అత్యధికంగా పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. సోమవారం నాడు మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి. ప్రతి సోమవారం చేనేత వస్త్రాలను వేసుకొని రావాలి జిల్లాలోని చేనేత కార్మికులనే ప్రోత్స హించడానికి ప్రతి సోమవారం చేనేత వస్త్రాలను ధరించి రావాలని అధికారులను సూచించారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం రూ.50 వేలు అందజేత

● కలెక్టర్‌కు చెక్కును అందజేసిన సీనియర్ సిటిజన్ ఫోరం



చెక్కు అందజేస్తున్న సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 07 ప్రభాతవార్త: సీనియర్ సిటిజన్ ఫోరం మహబూబ్‌నగర్ సీనియర్ సిటిజన్ ఫోరం వరద బాధితుల సహాయార్థం రూ.50 వేల చెక్కును జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ విజయేందిర బోయికి అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నిరాశ్రయులైన బాధితుల సహాయార్థమై తమ ఫోరం సభ్యులతో విరాళాలు పోగుచేసి చెక్కు రూపంలో కలెక్టర్‌కు అందజేశామని తెలిపారు. ఇలావిపత్తులు సంభవించి నప్పుడల్లా తమ ఫోరం సభ్యులతో విరాళాలు సేకరించి జిల్లా కలెక్టర్ ద్వారా తమవంత సహాయం గా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగభూషణం, అక్కినేని నారాయణ రావు, రాజసింహుడు, సురేష్‌బాబు, బాలయ్య, బాలకృష్ణ, మల్లికార్జున్ పాల్గొన్నారు.

తప్పిపోయిన చెంచు యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టాలి

● బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం

లింగాల,అక్టోబరు 07 ప్రభాతవార్త : మండలంలోని ఎర్రపెంట సమీపంలో నల్లమల అడవుల్లో తప్పిపోయిన చెంచు యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టాలని బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విలేఖరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా గతనెల 28వ తేదీన అడవి ఉత్పత్తుల సేకరణ కోసం తోటి స్నేహితు నితో కలిసి అడవిలోకి వెళ్లి తప్పిపోయాడు. కానీ యువకుడు అడవిలో తప్పిపోయి 10 రోజులు అయినా ఆచూకీ తెలియకపోవడం కుటుంబ సభ్యులు పుట్టెడు దు:ఖంలో ఉన్నారు. ఎంతో సాంకేతిక పరిజ్ఞానంఉన్న ఈపరిస్థితుల్లో తప్పిపోయిన చెంచుయువకుడి ఆచూకీ లభించక పోవడం చాలా బాధాకరమన్నారు. చెంచు యువకుడు తప్పిపోయి పది రోజులు కావస్తున్నా స్థానిక ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ స్పందించడం లేదని అధికారులకు అప్రమత్తం చేసి డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా చెంచు యువకుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లాకార్యవర్గ సభ్యులు పసునూరివిష్ణుచారి, బిసి మోర్చా మండల అధ్యక్షులు నవీన్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎస్సై

వైద్యంకోసం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న ఎస్సై

లింగాల,అక్టోబరు 07 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో గురైన వ్యక్తిని కాపాడి మాన వత్వం చాటుకున్నారు లింగాల ఎస్సై జగన్ మోహన్. సోమవారం అచ్చంపేట నుండి లింగాలకు వస్తుండగా రామాజీపల్లి గేటు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డు ప్రమాదంలో రక్తం మడుగులో పడడం చూసి వెంటనే అంబులెన్స్‌కు తనే స్వయంగా ఫోన్‌చేసి వైద్యం కోసం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు.

అనుమానాస్పద వ్యక్తి కనిపిస్తే సమాచారం తెలపండి

ఎస్సై జగన్‌మోహన్

లింగాల,అక్టోబరు 07 ప్రభాతవార్త: అడవిలో తప్పిపోయిన వ్యక్తి అనుమానాస్పదంగా ఎక్కడైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లింగాల ఎస్సై జగన్‌మోహన్ అన్నారు. ఈ సందర్భంగా గతనెల 28వ తేదీన తప్పిపోయిన వ్యక్తి ఎర్రపెంట గ్రామానికి చెందిన నిమ్మల శంకర్ (35) తన స్నేహితుడు ఉడుతల కృష్ణ ఇద్దరు కలిసి అడవి పండుల కోసం వెళ్లారు. దారి తప్పి పోయిన నిమ్మల శంకర్ తన స్నేహితుడు కృష్ణ ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తన కుటుంబ సభ్యులకు వచ్చి చెప్పాడు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా దొరకకపోవడంతో లింగాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తప్పిపోయిన వ్యక్తి ఎత్తు 5.5 అడుగులు, తెలుపు రంగు, వంకాయ రంగు చొక్కా నల్లరంగు షాట్, లాగు, నలుపు రంగు ప్యారగాన్ చెప్పులు ధరించి ఉన్నా డని తెలిపారు. తప్పిపోయిన వ్యక్తి ఎక్కడైనా అనుమానాస్పదంగా కనిపించిన లింగాల ఎస్సై ఫోన్ నంబర్ 8712657737, అచ్చంపేట సిఐ నంబర్ 87126577731కు సమాచారం ఇవ్వాలని కోరారు. లింగాల పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ తెలిపిన వారికి తగిన పారితోషికం ఇవ్వడం జరుగుతుందన్నారు.

కన్ను కోసం వస్తే కడుపులో చిన్నారి మృతి

గద్వాల అక్టోబర్ 07, ప్రభాతవార్త: మల్దకల్ మండలం ఎల్కూర్. గ్రామానికి చెందిన నాగరాణికి పురటినొప్పులు రాగ కాన్పు కోసం గద్వాలలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు. కాన్పు చేసే సమయంలో కడుపులో ఉన్న చిన్నారి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. వైద్యుల నిర్లక్ష్యంతో పసికందు మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు.

ఘనంగా దుర్గామాత చండీ పూజలు

బిజినేపల్లి,అక్టోబరు 07 ప్రభాతవార్త: ఆశ్వీజమాస శరన్నవరాత్రులను పురస్కరించుకుని దుర్గా మాత అమ్మవారు విగ్రహాన్ని మహాచండీ దేవిగా అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని పాలెంలో గాంధీ చౌరస్తాలో వాంటెడ్ హెల్పిండ్ హాండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారికి సోమవారం వేద పండితుల మంత్రోచ్చరణలతో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.మహిళలు సామూహిక కుంకుమార్చన, బతుకమ్మ బొడ్డమ్మలను భక్తి పారవశ్యంతో ఆడారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా నిర్వాహకులు జయకృష్ణ, జగదీష్, వివేక్, శివ, ఖాజా, సంపత్, బాలకృష్ణ, సిద్ధు, రాఘవేందర్, చంటి, అఖిల, బన్ని తదితరులు ఉన్నారు.

గల్లంతైన యువకుడి శవం లభ్యం

బిజినేపల్లి,అక్టోబరు 07 ప్రభాతవార్త: సల్కర్‌పేట గ్రామ సమీపంలోని కెఎల్ఐ కాలువలోకి ఆది వారం చేపల వేటకు వెళ్లిగల్లంతయిన యువకుడు మేఘస్వామి(22) శవం సోమవారం లభించినట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. నీటిలో గల్లంతైన యువకుడి ఆచూకీ కోసం ఆదివారం రాత్రి వరకు వెతికిన లభించకపోవడంతో కెఎల్ఐ నీటి ప్రవాహాన్ని బంద్ చేయించారు. సోమవారం ఉదయం నాగర్‌కర్నూల్ అగ్నిమాపక సిబ్బంది యువకుడి శవాన్ని గాలించి బయటకు తీశారు. శవానికి జిల్లా ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసి తల్లిదండ్రులు గోవిందమ్మ, శ్రీశైలంలకు అప్పగించి, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సాంప్రదాయబద్ధంగా వానరుడికి అంత్యక్రియలు

నారాయణపేట టౌన్,అక్టోబరు 07 ప్రభాతవార్త: మండలంలోని పేరపళ్ల గ్రామంలో సోమవారం వీధికుక్కల దాడిలో వానరం తీవ్ర గాయాల పాలై మృతి చెందింది. శ్రీరామసేనా యువకులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం, మానవత్వాన్ని చాటుకున్నారు. సంఘటనను చూసిన పలువురు అభినందించారు. అంత్యక్రియలు నిర్వహించిన వారిలో యువకులు, గ్రామస్తులు ఉన్నారు.

వీధిలైట్లు ఏర్పాటు చేయడంలో విఫలమైన

మున్సిపల్ అధికార పక్షం

● మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకటి శ్రీధర్

వనపర్తి టౌన్7, అక్టోబర్ ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో గత ఆరు నెలల నుండి వీధిలైట్లను ఏర్పాటు చేయడంలో మున్సిపల్ కౌన్సిల్ ఘోరంగా విఫలమైందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ 30 వార్డ్ కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ జిల్లా అడిషనల్ కలెక్టర్కు కాలనీ వాసులతో కలిసి ఫిర్యాదు చేశారు ఇటీవల నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ అధికార పక్షం ప్రజల సమస్యలను తీర్చడంలో కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంలో దృష్టి పెట్టడం లేదని కనీసం జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ స్పందించి అధి కారుల చేత ప్రజా సమస్యలు తీర్చే విధంగా కృషి చేయాలని ఆయ నకు విజ్ఞప్తి చేశారు, గత ఆరు నెలల నుండి వనపర్తి మున్సి పాలిటీలో ఒకే ఒక్క ట్యూబ్లైట్ కూడా కొనలేని పరిస్థితి ఏర్పాట యిందని వీధిలెట్లు లేక పాముల బెదరటతో విధి కుక్కల బెదదతో తో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వారి దృష్టికి తెచ్చా రు. స్థానిక 30 వార్డులోని న్యూటన్ కాలనీ లో వీధిలైట్లు లేక రాత్రి పూట ఆకతాయిలా వికృత చేష్టలకు ప్రజలు మహిళలు తీవ్ర ఇబ్బం దులకు గురువుతున్నారని తెలియజేశారు. గత మూడు సంవత్స రాల క్రితం 42 వ బ్లాకు లోని 30వ వార్డులో గల న్యూటన్ కాలనీ లో సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో 40 ఫీట్ల రోడ్ల వెడల్పుతో వెంచర్లు వేయడం జరిగింది. ఇప్పటివరకు ఈ రోడ్డుపై వీధి దీపాలు లేక రాత్రిపూట యువత మత్తు పానీయాలు, గంజాయి సేవిస్తూ ప్రయాణికులకు భయభ్రాంతులను గురిచేస్తున్న సందర్భంలో వన పర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ 30 వ వార్డు కౌన్సిలర్ అయిన టువంటి వాకిటి శ్రీధర్ ఆధ్వర్యంలో కాలనీవాసులదరూ కలిసి అడిషనల్ కలెక్టర్ వనపర్తి ప్రజావాణిలో కనీసం వీధిదీపాలు ఏర్పా టు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కి ఆదేశాలిస్తూ రాత్రి వేళల్లో పోలీసులనిగా కూడా పెంచాలని ఎస్పీ కూడా ఆ లెటర్‌ను ఫార్వర్డ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జానయ్య, కృష్ణా నాయక్ విష్ణు గౌడ్ వెంకటేష్ అజీమ్ పాషా రాజ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

● మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి ● కలెక్టరేట్ ఎదుట సిఐటియు ధర్నా

ధర్నా చేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 07 ప్రభాతవార్త: దసరా కంటే ముందే గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచ ాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మహబూబ్‌నగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్య దర్శి ఎం. వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రకాల పనులు చేస్తూ గ్రామాల పరిశుభ్రతకు పచ్చదనానికి నిలయం గా నిలుపుతున్న కార్మికులకు నెలల తరబడి జీతాలు రాకపోవడం దారుణమని, కార్మికులపై పని భారం తగ్గించాలని వేధింపులు ఆపాలని ప్రమాదాల్లో చనిపోయిన కార్మికులకు వారి కుటుంబాల్లో ఉద్యోగం ఇచ్చి, 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్త య్య మాట్లాడుతూ ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించి పెండింగ్ జీతాలు దసరాలోపు చెల్లించాలని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరద గాలన్న మద్దతుగా మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ బోయి విజయేంద్రకు వినతి పత్రం అందజేయగా, జీతాలు పండగలోపు ఇవ్వాలని, బట్టలు, సబ్బులు, నూనెలు పనిముట్లకు కూడా బడ్జెట్ కేటాయించాలని డిపిఓ పార్థసారథిని ఆదేశించారు. వెంకటయ్య, వెంకటేష్‌గౌడ్, హనుమంతు, ఆంజనేయులు, వెంకటయ్య, చంద్రయ్య, లక్ష్మమ్మ, వెంకటమ్మ, వెంకటేశ్వర్లు, నరసింహులు పాల్గొన్నారు.

ధన్వంతరి జయంతి ప్రభుత్వమే నిర్వహించాలి

● ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సనాతన బాలరాజు

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న సభ్యులు

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 07 ప్రభాతవార్త: నాయి బ్రాహ్మ ణుల ఆరాధ్యదైవం ఆయుర్వేదానికి మూల పురుషుడు శ్రీ భగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలరాజు కోరారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వేల సంవత్స రాల క్రితమే భారతదేశంలోని నాయి బ్రాహ్మణుల ఆయుర్వేద ఔష ధములను కనుగొని వైద్యం ప్రారంభించారు. నేటి ఆయుర్వేద వైద్యంఆయుర్వేదానికి మూలపురుషుడువైద్యానికి ఆదిదేవుడు అయి న ధన్వంతర జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారి కంగా నిర్వహించాలని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలరాజు కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవి, జిల్లా నాయకులు రాములు, నర్సింహులు, సనాతన బాలస్వామి, బస్వరాజ్, రాఘవేంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఐదు నెలలైనా ఛార్జిషీట్ వేయలేదు

బండమీదిపల్లి వైన్స్ హత్య ఘటనపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఫిర్యాదు లేఖను చూపిస్తున్న బాధితులు, బిసి సమాజ్ నాయకులు

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు07 ప్రభాతవార్త: బండమీదిపల్లి లోని మల్లికార్జున వైన్స్ దగ్గర జరిగిన గొడవలో హత్యకు గురైన శ్రీకాంత్ యాదవ్ కుటుంబ సభ్యులు సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయిని కలిసి హత్య జరిగి ఐదు నెలలు కావస్తున్న ఇంతవరకు చార్జిషీట్ వేయకుండా అసలు నిందితులను కాపాడుతున్నారని బిసిసమాజ్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తమ కుటుం బానికి పెద్ద దిక్కు అయిన కుమారుడు హత్య విషయంలో పలు మార్లు పోలీస్ వాళ్లను కలిసిన,ఇంతవరకు సరైన న్యాయం చేయ కుండా కాలయాపన చేస్తూ చార్జిషీట్ వేయకుండా అసలు నింది తులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిసి సమాజ్‌ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్‌సాగర్ మాట్లాడుతూ హత్య జరిగిన రోజు నుంచి అధికారులు, నాయకులు బాధితుల పక్షాన లేకుండా అగ్రవర్ణాలకు వత్తాసు పలుకుతూ కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.తమకు ఇక్కడ న్యాయం జరగకపోతే రాష్ట్ర బిసి కమిషన్, హ్యూమన్ రైట్స్‌లో ఫిర్యాదు చేసి న్యాయపోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. వినతి అంద జేసిన వారిలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సారంగి లక్ష్మీ కాంత్, బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, బిసి సమాజ్ సభ్యులు ఆంజనేయులు, వేణుయాదవ్ ఉన్నారు.

పూర్తయిన డిజిటల్ కార్డు పైలెట్ సర్వే

బోయాపూర్‌లో నిర్వహిస్తున్న డిజిటల్ కార్డు పైలెట్ సర్వే

బిజినేపల్లి,అక్టోబరు 07 ప్రభాతవార్త: బోయాపూర్ గ్రామంలో నిర్వ హించిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే సోమవారంతో ముగిసినట్లు తహసిల్దార్ శ్రీరాములు తెలిపారు. ప్రతి పథకానికి ఈ కార్డునే ప్రామాణికంగా తీసుకోనున్న నేపథ్యంలో బోయాపూర్ గ్రామాన్ని ఎంపిక చేసుకుని సర్వే నిర్వహించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులను ప్రతి కుటుంబానికి అందించే లక్ష్యంతో అధికారులు చేపట్టిన సర్వే ప్రజల సహకారంతో పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామంలో 190కుటుంబాలు ఉండగా మొత్తం623 మంది కుటుంబ లబ్దిదారుల వివరాలు సేకరించారు. సర్వే చేసేందుకు 11 కాలమ్స్‌తో ఉన్న ఒక ఫార్మెట్‌ను రూపొందించుకున్నారు. పైలెట్ కోసం ఎంపిక చేసుకున్నఇండ్లకు వెళ్లిమహిళలను ఇంటి యజమా నులుగా గుర్తించి కుటుంబ సభ్యుల పేర్లను సేకరించారు. వారికి ఇది వరకు ఏమైనా హెల్త్ కార్డులు ఉన్నాయా,ప్రభుత్వ పథకాల ద్వారా పొం దిన లబ్ధి వివరాలను సేకరించారు. ఇకనుంచి ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఈకార్డులను ప్రామాణికంగా తీసుకోనున్న నేపథ్యంలో కుటుంబ సభ్యుల ఫొటోలు కూడా తీసుకున్నారు. సర్వే ప్రక్రియను ఉమ్మడిజిల్లా ప్రత్యేక అధికారిరవినాయక్ పరిశీలించారు. తహసిల్దార్ శ్రీరాములు, ఎంపిడిఓ కథలప్ప, ఎంపిఓ నరసింహులు, పంచా యతీ సెక్రెటరీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

పుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, ఆర్డీఓ మధుమోహన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్,అక్టోబరు07 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్ర మానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 24 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించారు. కాగా ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరు

లలితాదేవిగా దర్శనం

కన్యకా పరమేశ్వరి ఆలయంలో లలితాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

సంతోషిమాత ఆలయంలో శాకాంబరి దేవిగా అమ్మవారు దర్శనం

జడ్చర్ల,అక్టోబరు 07 ప్రభాతవార్త: దేవి శరన్నవరాత్రి ఉత్స వాలు అంగరంగ వైభవంగా కన్నుల పండువగా కొనసాగుతు న్నాయి. అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తు న్నారు. జడ్చర్ల కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈ రోజు లలితదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.బాదేపల్లి పట్టణం లో విద్యానగర్ కాలనీలో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మ వారు పార్వతిదేవి శాఖంబరిదేవి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి, దసరా ఉత్సవ కమిటి అధ్యక్షుడు అఖిల్‌రెడ్డి,శ్రీనాథ్, విశ్వనాథ్, గోనెల రాధాకృష్ణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యా నగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ సంతోషిమాత ఆలయంలో చండి అలం కరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయంలో భక్తుల తో సామూహిక అభిషేకం కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి

చాముండేశ్వరి దేవిగా దర్శనం

జడ్చర్ల,అక్టోబరు 07 ప్రభాత వార్త: జడ్చర్లలోని శ్రీశ్రీశ్రీ సకల దేవతల దేవస్థానంలో దుర్గ నవరాత్రి ఐదవ రోజు శ్రీ చాముండేశ్వరి దేవి అలంక రణలో దర్శనమిచ్చారు. ఉదయం అమ్మ వారికి విశేష పంచామృతాభిషేక కార్యక్రమాలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. సోమవారం అమ్మవారిని లక్ష గాజులతో అలంకరించనున్నట్లు దేవస్థానం కమిటి సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయినగర్ కాలనీ వాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

8న అలంపూర్‌కు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రాక

ఇటిక్యాల,అక్టోబరు 07 ప్రభాతవార్త: అలంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల బ్రహ్మోత్సవాలు కొనసాగు తుండగా బ్రహ్మోత్సవాలకు 8న మంగళవారం ఉదయం 11 గం.లకు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరు కానున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. వీరితో పాటు ఏఐసిసి కార్యదర్శి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ హాజరు కానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.మంత్రి కొండా సురేఖ జోగు లాంబ అమ్మవారి పర్యటనను విజయవంతం చేసేందుకు అలం పూర్ నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

మక్తల్,అక్టోబరు 07 ప్రభాతవార్త: మండలంలోని కర్ని గ్రామా నికి చెందిన నాగరాజు (23) అనే యువకుడు క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. మండలంలోని ఖానాపూర్‌కు చెందిన నాగరాజు గత కొంత కాలం క్రితం కర్ని గ్రామానికి చెందిన యువతిని ఇల్లరికం వివాహం చేసుకున్నాడు. అనంతరం కర్నిలోనే నివాసం ఉంటూ వ్యవసాయ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఈ నెల 3న క్షణికావేశంలో పురుగుల మందు సేవించగా, గమనించిన కుటుంబ సభ్యులు మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించగా అక్కడే చికిత్స పొందు తూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. అన్న నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వై.భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత : కేసు నమోదు

చిన్నచింతకుంట,అక్టోబరు 07 ప్రభాతవార్త: మండల పరిధిలోని నెల్లికొండి గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ అక్రమంగా తరలి స్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు. నెల్లికొండి గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడ్డికి చెందినట్రాక్టర్ ఎలాంటి అను మతులు లేకుండాముచ్చింతల గ్రామ సమీపంలోని ఊకచెట్టు వాగునుంచి అక్రమంగా ఇసుకతరలిస్తుండగా పట్టుకొని ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసునమోదుచేసినట్లుఎస్సై తెలిపారు.

మహాలక్ష్మీ పథకం మహిళలకు వరం

● మాజీ జడ్పీటిసి కృష్ణప్రసాద్ యాదవ్

చిన్నంబావి,అక్టోబరు 07 ప్రభాతవార్త: మహిళలకు మహాలక్ష్మి పథకంలో భాగంగా దీపం సిలిండర్లను రూ. 500లకే అందజ ేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెడు తుందని మాజీ జడ్పీటిసి ఇటికాల కృష్ణ ప

విద్యార్థులు విద్యతోపాటు ఆత్మరక్షణ నేర్చుకోవాలి

పెబ్బేరు అక్టోబర్ 07 ప్రభాతవార్త : పెబ్బేరులో నిర్వహించిన సుమన్ షూట్‌ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే గ్రేడింగ్ టెస్టులు నిర్వహించారు. ఇందులో బాలికల విభాగంలో వెవన్స్,నాన్ చాక్స్ బాలుర విభాగంలో కథస్ స్పారింగ్, బేసిక్ ప్రాముఖ్యత చూపారు వీరికి వనపర్తి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో బెల్ట్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ గిరిధర్‌రావు, డి.ఎస్.పి కృష్ణ మనోహర, ఆర్ఐ అప్పలనాయుడు, ఎస్సై మంజునాథ్‌రెడ్డి పాల్గొన్నారు. కరాటేలో ఉత్తీర్ణులైన బాలబాలికలకు బెల్టులు సర్టిఫికెట్లు అందజేశారు. బాలికలను ఉద్దేశించి మాట్లా డుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి మహిళలపై అఘాయిత్యాలను ఎదుర్కొనడానికి ఆత్మ రక్షణ కొరకు ప్రతి ఒక్క విద్యార్థిని మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ శ్రీనివాసులు, భీష్మనాథ్ ,ట్వింకిల్ రెడ్డి,శ్యాంసుందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎస్పీ

పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం

పెబ్బేరు అక్టోబర్ 7 ప్రభాతవార్త : పెబ్బేరు పట్టణ కేంద్రంలో నవరాత్రులలో భాగంగా శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి అమ్మ దేవాలయం వద్ద తొగుటవీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తొగుట వీర క్షత్రియ సంఘం ప్రమోదిని పాండేశ్వరి రెడ్డి పెబ్బేరు మార్కెటట్‌యార్డ్ చైర్ పర్సన్ శ్రీఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నపాయకులు గౌని యుగంధర్‌రెడ్డి, తొగుటవీర క్షత్రియ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

● దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు 5వ రోజు సోమవారం శ్రీ రాజ రాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి కిట్టుస్వామి, అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చైర్మన్,వైస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న తొగుటవీర క్షత్రియ సంఘం నాయకులు

ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే

గద్వాల అక్టోబర్ 7 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేటీదొడ్డి మండలం మల్లాపురం గ్రామానికి చెందిన అరుణ భర్త కంబలయ్యకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 2లక్షల50 వేల రూపాయలు ఎల్ఓసి లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాజారెడ్డి, మాజీ సర్పంచులు, భరత్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కేటీదొడ్డి మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, గోపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్ఓసి లెటర్ అందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి

శ్రీమహాచండీ దేవి పార్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం

అమరచింత అక్టోబర్ 07 ప్రభాతవార్త : అమరచింత మున్సిపల్ కేంద్రంలోని దేవిశరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సోమవారం 5వ రోజు పట్టణంలో శ్రీ కాళికాదేవి ఆలయంలో శ్రీ మహాచండీ దేవి పార్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే అమరచింత మున్సిపల్ కేంద్రంలోని జగన్ వాడలో నెలకొల్పిన దుర్గామాత కు భక్తి శ్రద్ధలతో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

అమరచింత కాళికాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఆత్మకూర్ అక్టోబర్ 07 ప్రభాతవార్త : దేవిశరన్నవరాత్రులలో భాగంగా మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహానికి అమరచింత మాజీ ఎమ్మెల్యే మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మర్ స్వర్ణ సుధాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆమె ప్రసాదం వితరణ అందజేశారు.శరన్నవరాత్రులలో భాగంగా ప్రతి ఒక్కరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు పలువురు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి

ఓటర్ లిస్ట్‌లో పేర్లు మార్చినవారిపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు

కొత్తకోట అక్టోబర్ 07 ప్రభాతవార్త: కొత్తకోట మండలం పామాపూర్ గ్రామంలో జరిగిన ఓటర్ లిస్ట్‌లో అవకతవకలపై గ్రామ నాయకులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఓటర్ లిస్టులో తమ పేరు ఎక్కడుం దో తెలియక ఓటర్ల అయోమయంగా ఉన్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇద్దరు ముగ్గురు గ్రామ స్థాయి నాయకులుతమ వ్యక్తి గత రాజకీయ స్వార్థం కోసంఓటర్ లిస్ట్‌తారు మారు చేశారని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని ఎన్నికల చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారని చెప్పారు. నూత నంగా వార్డు సభ్యులుగా రాజకీయంగా ప్రవేశం చేయాలనుకున్న యువకులు ఆశలపై నీళ్లుచల్లుతున్నారని కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అనుకూలమైన ఓట్లను తమ వార్డులో వేసుకున్నారని తమకు అనుకులంగా ఉన్న ఓట్లను తీసి సంబందంలేని వార్డులకు మార్చివేశారని వివరించారు. గతంలో నుంచి ఇంటినంబర్ ప్రకారం కుటుంబ సభ్యులు మొత్తం ఒకే చోటా ఉండి ఓటర్ లిస్ట్ వార్డుల వారికి చాలా చక్కగా ఉండే దని ఇప్పుడు ఈ నాయకులు తమకు అనుకూలంగా ఓటర్ లిస్టులో మార్పుచేర్పులు చేసి చిందరవందర చేసారని చెప్పారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు ఈ నాయకులకు ఎవరిచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామ నాయకులు గులాబీ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న పామపురం నాయకులు

బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న వీపనగండ్ల ఎస్సై

వీపనగండ్ల అక్టోబర్ 07 ప్రభాతవార్త : బతుకమ్మ ఉత్సవాల్లో ఎస్సై కె రాణి పాల్గొని ప్రారంభించారు. సోమవారం నాడు జరిగిన బతుకమ్మ ఉత్సవాలలో ఆమె పాల్గొని అక్షయ రికార్డింగ్ సెంటర్ ఆధ్వర్యంలో డాపోడీల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ సంతర్భంగా జరుగు బతుకమ్మ సంబరాలు ప్రజలకు ఎంతో ఉత్సాహాన్ని గ్రామీణ ప్రాంతంలోని ఆడపడుచులకు ఇస్తుంది అని ఆమె తెలిపారు. తెలంగాణ ఆనవాయితీగా వస్తున్న బతుకమ్మ పండుగలలో మహిళలు పాల్గొని బతుకమ్మ పతీకలను ఎత్తుకొని బొడ్డెమ్మలు ఆడుతూ సంతోషాన్ని గుడపుతారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ బతుకమ్మ పండుగకు బతుకమ్మ పతిమలను బంతి పువ్వులు గునుగు పువ్వులు తదితర పూలతో అలంకరించి బతుకమ్మను ఎత్తుకొని మహిళలు సంబరాలు జరుపుకునే పండుగ అని ఆమె ఈ సందర్భంగా కొనయాడారు. ఈ కార్యక్రమంలో అక్షయ పాటల రికార్డింగ్ సెంటర్ సింగర్ మీసాల రాము డాపోడీల్స్ పాఠశాల కరస్పాండెంట్ బత్తుల రాముడు తదితర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బతుకమ్మ ఎత్తుకొని ఉత్సవాలలో పాల్గొన్న వీపనగండ్ల ఎస్సై కే రాణి

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

ఇటిక్యాల,అక్టోబరు 07 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను నియోజకవర్గ వ్యాప్తంగా 70 మంది లబ్దిదారులకు రూ.19 లక్షల 76 వేల 500ల విలువ గల చెక్కులను సోమవారం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ, మానవపాడు, ఉండవెల్లి, ఇటిక్యాల, రాజోలి, అలంపూర్, వడ్డేపల్లి మండలాలలోని ఆయా గ్రామాల లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ, మానవపాడు, ఉండవెల్లి, ఇటిక్యాల, రాజోలి, అలంపూర్, వడ్డేపల్లి మండలాలలోని ఆయా గ్రామాల లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే విజయుడు పంపిణీ చేశారు. అదేవిధంగా ఉండవెల్లి మండలం మార మునగాల గ్రామ బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్త షేక్ వన్నూరు భాష మృతి చెందగా ఆయన భార్య షేక్ శాలిబికిపార్టీ పరంగా రూ. 2 లక్షల చెక్కును ఎమ్మెల్యే విజయుడు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరమేష్‌రెడ్డి, గజేందర్‌రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కిశోర్, మాజీ వైస్ ఎంపిపి దేవన్న తదితరులు పాల్గొన్నారు.



క్యాంపు కార్యాలయంలో 70 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఆత్మకూరు మండల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ధర్నా

ఆత్మకూరు అక్టోబర్ 07 ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆత్మకూరు మండల సిపిఐ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సిపిఐ నాయకులు రాబర్ట్ శ్రీహరి తదితరులు మాట్లాడుతూ మండలంలోని రేచింతల మూలమల్ల పిన్నంచర్ల తదితర గ్రామాలలో ప్రజా సమస్యలు పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని మండల కేంద్రం నుండి ఆయా గ్రామాలకు వెళ్లేందుకు కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేనందున ప్రతినిత్యం తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా మండల కేంద్రంలోని చెరువు కట్ట సమీపంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇంటి నిర్మాణాలు చేసుకున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించి ప్రభుత్వ భూములను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా మండలంలోని వివిధ గ్రామాలలో స్మశాన వాటికలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి మండల అధికారులు తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. గడిచిన 15 సంవత్సరాల నుండి ఆత్మకూరు మండలంలో ఇండ్లు లేక లబ్ధిదారులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఈ విషయాన్ని గుర్తించి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను తక్షణమే నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆత్మకూరు తహశీల్దార్ చాంద్ భాషాకు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహ శెట్టి, బాలరాజ్ ,కాజా పేరు తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఐ నాయకులు

మంచి నీటిని సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వద్దు

76 శాతం రోగాలు మంచి నీటి వలనే నయం అవుతాయి : మిషన్ భగీరథ ఎస్సీ ఈ వెంకట రాములు

వీపనగండ్ల అక్టోబర్ 07 ప్రభాతవార్త: ప్రజలు నిత్యం త్రాగే మంచినీటి వల్లనే 76 శాతం రకాల రోగాలు నయం కావడానికి అవకాశం ఉంది అని మిషన్ భగీరథ వనపర్తి జిల్లా ఎస్సీ ఈ అధికారి వెంకట్ రాములు తెలిపారు. సోమవారం నాడు మిషన్ భగీరథ సహాయకులకు మంచినీటిని ప్రజలకు ఏ విధంగా అందించాలి అనే అంశంపై మంచినీటి శిక్షణా కార్యక్రమం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.ఈ శిక్షణా కార్యక్రమానికి వీప నగండ్ల చిన్నంబావి మండలాల సహాయకులు పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మంచి నీటిని సరఫరా చేయడంలో సహాయకులు నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. ప్రతి మనిషికి రోజువారిగా 50లీటర్ల నీరు అవసరమని దాని ప్రకారం గ్రామంలో ఉన్న జనాభాకు తగ్గట్టు నీటిని సరఫరా చేయాలని ఆయన తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమం నాలుగు రోజులు ఉంటుందని దీనిలో మొదటి రోజు థ్రోరిన్సీ రెండవ రోజు విద్యుత్తు మోటర్లపైన మూడవ రోజు పైప్‌లైన్ల లీకేజీలు వాటి మరమ్మత్తుల పైన నాలుగవ రోజు బోరు మోటర్ల నీటిని సద్వినియోగం ఏ విధంగా చేసుకోవాలి రిపేర్లుఅనే అంశంపై నాలుగురోజులు ఉంటుందని దీనికి సహాయకులు అందరు కలిసి హాజరై ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాలని సహాయకులకు సూచించారు ఈ శిక్షణ కార్యక్రమంలో మేఘారెడ్డి డిఈఈ అమిత్ ,వీపనగండ్ల ఏ ఈ ఉదయ్ ,చిన్నంబావి ఏ ఈ రవితేజ, వీపనగండ్ల ఎంపీడీఓ శ్రీనివాసరావు,చిన్నంబావి ఎంపీడీఓ రమణరావు ,తదితర మిషన్ భగీరథ అధికారులు సహాయకులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన మిషన్ భగీరథ సహాయకులు

మిషన్ భగీరథ సహాయకులతో మాట్లాడుతున్న ఎస్సీ ఈ వెంకట రాములు

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దురాక్రమణ దాడిని ఆపాలి

నారాయణపేట టౌన్,అక్టోబరు07 ప్రభాతవార్త: పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దురాక్రమణ దాడిని ఆపాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలో వామపక్షాల నిరసన కార్యక్రమం నిర్వహించారు. పాలస్తీనా ప్రజలపై, ఆ దేశంపై ఇజ్రాయిల్ చేస్తున్న సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని వెంటనే ఆపాలని జాతీయ వామపక్షాల దేశవ్యాప్త నిరసనల పిలుపు మేరకు జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి కొండన్న, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రశాంత్‌లు మాట్లాడుతూ గత సంవత్సరం సామ్రాజ్యవాద అమెరికా ప్రోద్బలంతో ఇజ్రాయిల్ పాలస్తీనాపై దురాక్రమణ దాడి మొదలు పెట్టి నేటికి సంవత్సరం అయిందని, ఈ సంవత్సర కాలంగా అమాయక పసి పిల్లలు, వృద్ధులు, మహిళలు, పాలస్తీనా సాధారణ పౌరులు మొత్తం 86 వేల మందికి పైగా మరణించారని,ఈ ఆధునిక కాలంలో దురాక్రమణ పేరుతో ప్రజలను చంపడం సమంజసమైంది కాని, ప్రపంచ శాంతి వర్ధిల్ల్లాలని ప్రపంచ ప్రజలే కోరుకుంటున్న ఈ కాలంలో ఐక్యరాజ్య సమితి నిబంధనలను పూర్తిగా తుంగలోతొక్కి అమెరికా దాని మిత్రదేశాలు అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందని దేశాల సంపదలు కుల్లగొట్టడంకై, తమ ఆధిపత్యం కొరకు దురాక్రమణ దాడులు చేయడం సహించరానిదని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ, సిపిఐఎం,సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్, ఏఐటి యుసి, సిఐటి యు, ఐఎఫ్‌టియు నేతలు నర్సింహులు, బలరాం, సి.వెంకటేష్ రజక,చెన్నప్ప, నర్సింలు, వ్యకాస గోపాల్, రైతు సంఘం అంజి లయ్యగౌడ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

శరన్నవరాత్రుల ఉత్సవాలలో అమ్మవారికి విశిష్ట పూజలు

శరన్నవరాత్రుల ఉత్సవాలకు హాజరైన అదనపు కలెక్టర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫీస్ పోలీస్

గద్వాల ప్రతినిధి అక్టోబర్7 ప్రభాతవార్త: గద్వాల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కాళికాదేవి ఆవరణలో శరన్నవరాత్రోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా అమ్మవారి విశిష్ట పూజకు ఈ వెంకటాచారి హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్, ఎం.కిరణ్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు క్రైమ్ బ్రాంచ్, లక్ష్మీనారాయణ అదనపు కలెక్టర్, రెవెన్యూవారు రావడం జరిగింది. ముఖ్య అతిథులకు గద్వాల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులకు శాలువా పూలబోకే ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. శ్రీశ్రీశ్రీ కాళికాదేవి అమ్మవారి పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొనగా వారికి దేవాలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శ్రీశ్రీశ్రీ కాళికాదేవి దేవాలయంలో ఏర్పాటు చేసిన చిన్నారుల నృత్య ప్రదర్శన కార్యక్రమాలు వీక్షించినట్లు మా ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన ముఖ్య హద్దులకు గద్వాల స్వర్ణకార సంఘం నాయకులు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి బంగారు శంకరయ్య,ఈ కార్యక్రమంలో బంగారు శంకరయ్యతో పాటు వీరస్వామి, బ్రహ్మం, కరాటే నృత్యం, రఘు ఆచారి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అధికారులకు స్వాగతం పలుకుతున్న స్వర్ణకార సంఘం నాయకులు

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

అమరచింత అక్టోబర్ 07 ప్రభాతవార్త: అమరచింత మున్సిపల్ కేంద్రంలోని జమ్ములమ్మ దేవాలయం నుండి దుంపయికుంట వరకు సీసీ రోడ్ల పనులను సోమవారం అమరచింత మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ పూజలు చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ మాట్లాడుతూ, సీసీ రోడ్ల నిర్మాణానికి సిడిపి నిధులు 15 లక్షలు మంజురయ్యాయని సీసీ రోడ్ల పనులలో కాంట్రాక్టర్ నాణ్యత పాటించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ మాజీ చైర్మన్ ఎస్ ఏ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్ ,ముదిరాజ్ టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జింక రవి ,టిఆర్ఎస్ పార్టీ అమరచింత అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్ ,టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి చిన్న బాలరాజ్ ,ఐదో వార్డ్ కౌన్సిలర్ రాజ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ

రికార్డులను పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

ఉట్కూర్,అక్టోబరు 07 ప్రభాతవార్త: మండల కేంద్రంలో సోమవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. శైలజ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించి ఏప్రిల్‌లో జరిగిన మాతృ మరణానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయ కుమార్, గోవిందరాజు, పర్యవేక్షకులు నరసింహులు, ఆరోగ్య కార్యకర్త కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పేట జిల్లా కోర్టుకు నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కె. మేనుశ్రీ

నారాయణపేట టౌన్,అక్టోబరు07 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా కోర్టుకు నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సోమవారం కె.మేనుశ్రీ ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ పూలమొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పేటలో ప్రారంభమైన గోల్డ్, డైమండ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్

నారాయణపేట టౌన్,అక్టోబరు 07 ప్రభాతవార్త: పట్టణంలోని బాలాజీ జ్యువెలర్స్‌లోని 2 రోజుల పాటుగా నిర్వహిస్తున్న అలంకార్ 24 లైట్ వెట్ న్యూ మాడల్ గోల్డ్, డైమండ్ జ్యువెలరీని ఎగ్జిబిషన్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరినారాయణ్ భట్టడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సరసమైన ధరలకు సరికొత్త మాడల్స్ బంగారు ప్రజల నెక్లెస్‌లతో ఆభరణాలు లభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎగ్జిబిషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చెరువు నాలా కబ్జాను అడ్డుకోండి.. కలెక్టర్‌కు రైతుల వినతి

నారాయణపేట టౌన్,అక్టోబరు 07 ప్రభాతవార్త : మండలం పళ్ల బుజుర్గ్‌లోని నల్ల చెరువు నాలా కబ్జా అవుతున్నదని దానిని అడ్డుకుని రైతులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రైతులు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. సర్వే నంబర్లు 690,699, 690/1,690/2 పొలాల పక్కనుంచి నాలా వెళుతుంది. అయితే సర్వే నంబర్ 700,701లో రియల్ ఎస్టేట్ వ్యాపారి దినేష్ వెంచర్ ఏర్పాటు చేశాడు. చెరువు నాలాను కబ్జా చేశాడు. దాంతో నాలా ద్వారా వెళ్లే నీరు మా పొలాల్లోకి వస్తున్నాయి. అంతకు ముందు ఇరిగేషన్ ఏఈ, డిఈలు విన్నవించగా వారు నాలాను తెరిపించి యధావిధిగానాలా ఉండాలని రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఆదేశాలు ఇచ్చారు.కానీ ఆ వ్యాపారి నాళాను మూసివేశారు. తరువాత ఆ వ్యాపారి మూయించి వేశాడు. కానీ భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా శాశ్వతంగా నాలాను కాపాడాలని రైతులు ఆశప్ప, నర్సింహులు, ఉసేనప్ప, మంగలి గోపాల్, గుత్తి రమేష్ విన్నవించారు.

బాధిత కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి పరామర్శ

పేబ్బేరు అక్టోబర్ 7 ప్రభతవార్త: పేబ్బేరు మండలం తోమలపల్లి గ్రామంలో కోత్త కాపు. మహేశ్వర్ రెడ్డి ఇటీవల గుండే నొప్పితో మరణించారు. దశదిన ఖర్మ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా గుడిసె కొండయ్య భార్య మశమ్మ రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిరంజన్‌రెడ్డి వెంట జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల, అశోక్, మాజీ జె. పి.టి.సి పద్మ వెంకటేష్, ధర్మా రెడ్డి, మోగులయ్య, ఆనంద్, లాలు యాదవ్ ఉన్నారు.

పిఆర్‌టియుటిఎన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు హాజరైన పెబ్బేర్ ప్రతినిధులు

పెబ్బేర్ అక్టోబర్7 ప్రభాతవార్త: హైదరాబాద్ పట్టణంలో నిర్వహించిన పి ఆర్ టి యు టి ఎస్ 35 న రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు పెబ్బేరు మండల అధ్యక్షులు దాసరి చిన్న రాములు, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు వసంతపురం రాజు పాల్గొని ఉపాధ్యాయ సమస్యల పైన పలు అంశాలు రాష్ట్ర శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. పెండింగ్లో ఉన్నటువంటి ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని 50% ఫిట్మెంట్ తో పి ఆర్ సి ని అమలు చేయాలని,సిపిఎస్ విధానాన్ని రద్దుపరచాలని తదితర అంశాలు రాష్ట్ర శాఖ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జయంత్‌రెడ్డి, శివశంకర్ యాదవ్, రామచంద్రయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా

కలెక్టర్‌కి వినతి పత్రం ఇ

విద్యకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

- విద్యతో పాటు ఆటలకు ప్రాధాన్యత...
- రూ.1.30కోట్లతో స్టేడియం పనులకు మంత్రి శంకుస్థాపన
-రూ.3.25కోట్లతో కస్తూర్భా అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన
-మహిళలతో ముచ్చటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
-మంత్రికి గొంగడి బహుకరించిన కాంగ్రెస్ నాయకులు

మంత్రిని గొంగడి, రుమాల్‌తో సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు

మహిళలతో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

కల్వకుర్తి, అక్టోబర్ 07 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు సముచిత స్థానం కల్పిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటించారు. సుమారు రూ.43కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మినీ స్టేడియంలో రూ.1.30కోట్లతో స్టేడియంలో ఆధునిక పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని కల్వకుర్తి కస్తూర్భా గాంధీ విద్యాలయంలో విద్యార్థినులకు ఇంటర్మీడియట్ స్థాయిని పెంచుతూ రూ.3.25కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణాలకు మంత్రి శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలికల విద్యను పటిష్టం చేస్తూ కస్తూర్భా విద్యాలయాల్లో ఉన్నత పాఠశాలల నుంచి ఇంటర్ స్థాయికి పెంచి కస్తూర్భా విద్యను బలోపేతం చేస్తున్నామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి స్థానిక మహిళలతో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ముచ్చటించారు. కాంగ్రెస్ నాయకులు మంత్రికి గొంగడి, రుమాల్‌తో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

రుణమాఫీపై స్పెషల్ డ్రైవ్

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడే ప్రతి ఒక్కరికి రుణమాఫీ అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడి ఆంజనేయులుతో పాటు గా జడ్చర్ల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మండల వ్యవసాయ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇది ప్రజల ప్రభుత్వం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గానికి 4వేల చొప్పున ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయనున్నారని, ప్రతి సంవత్సరం ఇండ్లు లేని పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వా నిదేనన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఒక మంచి నాయకు డిని ఎన్నుకున్నారని, నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ నియోజ కవర్గ అభివృద్ధి కోసం పాటు పడే వ్యక్తిని ఎన్నుకోవడం ఈ ప్రజల అదృష్టమని మంత్రి పేర్కొన్నారు.అంతకు ముందు కల్వకుర్తి శాసన సభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మంత్రి చేతుల మీదుగా రూ.44కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. కల్వకుర్తి పట్టణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్డీఓ కార్యాలయాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కల్వకుర్తి పట్టణంలో రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ నుంచి విశ్రాంతి భవనాన్ని నిర్మించాలని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు.

ధరణి ప్రక్షాళన 2024 ఆర్‌ఓఆర్ చట్టాన్ని సమూలంగా మారుస్తాం: రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టం, సమూలంగా ప్రక్షాళన చేస్తా మని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ధరణిని తీసుకొచ్చి రైతులను అనేక ఇబ్బందులకు గురి చేశారని మంత్రి పొంగులేటి నిప్పులు చెరిగారు. ధరణితో రైతులు హరిగోసపడ్డారని ఆయన గుర్తు చేశారు. ధరణిని సమగ్రంగా ప్రక్షాళన చేస్తామని మంత్రి పేర్కొంటూ 2024 ఆర్‌ఓఆర్ సమూలమైన మార్పులతో తీసుకొస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను మతిపోయి అవాకులు, చెవాకులు పేలుతున్నా రని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి,జిల్లానాయకులు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, కొన్సిలర్లు రాచోటి శ్రీశైలం, సూర్యప్రకాష్‌రావు, బాలునాయక్, బోజిరెడ్డి, యాదమ్మ శ్రీనివాస్, బావండ్ల మంజుల మధు, ఏజాస్, గోరటి శ్రీనివాస్,పీఏసీఎస్ చైర్మన్ తలసానిశ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయ కులు జిల్లెల్ల రాములు,రమేష్‌నాయక్, చంద్రకాంత్‌రెడ్డి, పుస్తకాల రాహుల్,సంతయాదవ్, జమ్ముల శ్రీకాంత్, సీఐ నాగార్జున, ఎస్ఐ మాదవరెడ్డి, వెంకట్‌రెడ్డిలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేకట స్థావరంపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, వనపర్తి పోలీసులు సంయుక్త దాడి

పేకాట స్థావరం పై దాడి చేసిన పోలీసులు

పెబ్బేరు అక్టోబర్ 07 ప్రభాతవార్త : పెబ్బేర్ పట్టణ పోలీస్ స్టేషన్లో 15 మంది అరెస్ట్ కేసు నమోదు జోగుళాంబ గద్వాల్ జిల్లా సరిహ ద్దులో బీమాపల్లి కృష్ణ నది అవతలి వైపు రంగాపూర్ శివారులో ని ఒక గోదాంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా పోలీస్ లకు నమ్మదగిన సమచారం రాగాజిల్లా ఎస్పీ శ్రీటి. శ్రీనివాస రావు ఐపీ ఎస్ ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ సీఐ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఇటిక్యాల ఎస్సై వెంకటేష్,ఎస్సై సిబ్బంది, వనపర్తి పోలీసు లు సంయుక్తంగా పేకాట స్థావరం పై దాడి నిర్వహించి 15 మంది నీ అరెస్టు చేసి 6,35,600 /- రూపాయాల నగదు, 4 కార్లు, 4 బైక్ లు, 15 మొబైల్స్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయించడం జరిగింది. కేసు నమోదు అయిన వారి వివరాలు పల్లె వెంకటయ్య - గుడ్డం దొడ్డి, ధరూర్ దౌలు -ధౌధర్ పల్లి, గద్వాల్‌గుంజ పల్లి వీరేష్,మట్టి పేట రామ మూర్ ఆంజనేయులు, పారుచర్ల, ధరూర్ అశోక్ - గద్వాల్, ఉప్పరి గోపాల్ - ఎర్రవల్లి మద్ది లేటి, కొండేర్, ఎర్రవల్లి జలీల్ భాషా, రాయచూర్ పాడ రామి రెడ్డి ఎర్రవల్లి సత్యస్వరూఫ్- గద్వాల్ కూర్వ వీరన్న - కొండేరు, ఎర్రవల్లి కృష్ణయ్య,రంగాపురం,పెబ్బేరు వెంకటన్న,కొండేరు, ఎర్రవల్లి,నాగిరెడ్డి, చెలిమిల్ల పెబ్బేరు నరసింహ రెడ్డి, పెద్దొడ్డి, మల్దకల్ వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 07 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా సోమవారం నాడు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 17 మంది ఫిర్యాదుల దారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్‌స్టే షన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయా లని ఆదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే భరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ప్రజావాణిలో మొత్తం 17 ఫిర్యాదులు9,భూతగాదాలకుసంబంధించిన ఫిర్యాదులు 1,కుటుంబ తగదాల ఫిర్యాదులు 7, పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఎమ్మెల్యే సన్మానం

నారాయణపేట టౌన్,అక్టోబరు 07 ప్రభాతవార్త : నూతన వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ కోనంగేరి హన్మంతు కమిటి సభ్యుల బాధ్యతలు స్వీకరణోత్సవ కార్యక్రమం జరిగింది. సోమవారం ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పర్ణికరెడ్డి హాజరై చైర్మన్ శివారెడ్డిని సన్మానించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు సంబంధించిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే చర్యలు తీసుకోవాలి

●గద్వాల జిల్లా ఎస్పి టి. శ్రీనివాసరావు

గద్వాల అక్టోబర్ 7 ప్రభాతవార్త: శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 7 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టాలని, విచారణ జరిపి, తగు చర్యలు తీసుకుని, నివేదికను అందజేయాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులలో భార్యభర్త గొడవకు సంబంధించి 1 ఫిర్యాదు, భూవివాదాలు, గొడవలకు సంబంధించి 2 పొలం రిజిస్ట్రేషన్ చేసుకుని డబ్బులు ఇవ్వడం లేదని 1, చీటింగ్‌కు సంబంధించి 1, ఇతర అంశాలకు సంబంధించి 2 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

విద్యాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే

అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల టౌన్,అక్టోబరు 07 ప్రభాతవార్త : విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు. జడ్చర్ల పట్టణంలోని నిమ్మబావిగడ్డలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రచయిత్రి మహేశ్వరికి అభినందనలు

అభినందించిన మాజీ గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రజిని సాయిచంద్

ఇటిక్యాల,అక్టోబరు 07 ప్రభాతవార్త : మండల పరిధిలోని కారపాకుల గ్రామానికి చెందిన బిటెక్ చదువుతున్న మహేశ్వరి రచయిత్రిని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్ రజిని సాయిచంద్ అభినందించారు. సోమవారం హైదరా బాద్‌లో రచయిత్రి మహేశ్వరి రాసిన నాన్న కవిత్వం ఆడియో టీజర్‌ను ప్రారంభించారు. జోగు లాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కారుపా కుల గ్రామానికి చెందిన రాముడు కూతురు పి. మహేశ్వరి బీటెక్ విద్యాభ్యాసం చేస్తుండగా మహే శ్వరి వయసుకు మించిన జ్ఞానంతో మంచి కవితలు రాస్తూ అందరిని ఆకట్టుకుందని, రచయిత్రి మహే శ్వరి రాసిన నాన్న కవిత్వం తనను ఎంతో ఆకట్టుకుందని ఈ సందర్భంగా మహేశ్వరిని రజినిసాయి చంద్ అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రజినిసాయిచంద్ మాట్లాడుతూ రచయిత్రి మహేశ్వరి భవిష్యత్తులో గొప్ప రచయిత్రిగా ఎదుగుతుందని మంచి కవిత్వాలు రాస్తుందని ప్రకటించారు. అనంతరం రచయిత్రి మహేశ్వరిఆనందం వ్యక్తపరుస్తూ మంచి మంచి కవిత్వాలు రాస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడతానని నా తల్లిదండ్రులకు, గురువులకూ మా గ్రామానికి జిల్లాకు మంచి పేరు తెస్తానన్నారు.

మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడాలి

●ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి

బిజినపల్లి,అక్టోబరు 07 ప్రభాతవార్త : మత్స్యకారుల జీవనోపాధి మెరుగు పరిచేందుకు కాంగ్రెస్ సర్కార్ చర్యలు చేపట్టిందని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి అన్నారు. పాలెం పెంటోని చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుల్ల మత్స్య సంపద ఉత్పత్తి, ఉత్పాదకత పెంచటానికి చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఇలా చేప పిల్లలను చెరువుల్లో విడుదల చేయటం ద్వారా సజావుగా ఉత్పత్తి అయ్యే మత్స్య సంపదకు తోడు విడుదల చేసిన చేపలు కూడా పెరిగి మత్స్య సంపద వృద్ధి అవుతుందని చెప్పారు. తద్వారా మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని చెప్పారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో చెరువులు, కుంటలకు జలకళ లేక మత్స్య కార్మిక కుటుంబాలకు ఆర్థిక చేయూత లేకుండా పోయిందని దేశంలో ఎక్కడ లేని విధంగా కేవలం ఒక తెలంగాణ రాష్ట్రంలోనే 100 శాతం సబ్సిడిపై చేప పిల్లలను మత్స్యకారులకు అందజేస్తున్నా మన్నారు. ప్రభుత్వమే చేపలను ఖరీదు చేసి చెరువుల్లో విడుదల చేస్తున్నారని పాలెం చెరువులో మొదటి విడతగా 53 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. వచ్చే వేసవికల్లా మత్స్యకార్మికులకు పూర్తి స్థాయిలో ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ఎమ్మెల్సీ అన్నారు. మత్స్యశాఖ ఏడి రజిని మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ మత్స్యకారులకు వరం అని, రాబోయే రోజుల్లో ఈ చేప పిల్లలు పెరిగి మత్స్యకారులకు ఎంతో ఉపాధి కలిగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, మాజీ సర్పంచ్‌లు గంగనమోని తిరుపతయ్య, అమృత్‌రెడ్డి, సొసైటీ సభ్యులు కొంకల్ నిరంజన్, సొప్పరి బాలస్వామి, సొప్పరి సత్యం,కొంకలి యాదగిరి, లోకేష్, కాశన్న, నరసింహ, జంగం నారాయణ, కొంకలి రామకృష్ణ, సొప్పరి పరశురాములు, జంగం శ్రీను, బాలమ్మ, కొండమ్మ, కళమ్మ, మత్స్యశాఖ అధికారులు నరసింహులు, సైదులు, వస్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, అధికారులు

మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం

దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొంగులేటి...

మంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, జిల్లా,పట్టణ, మండల ఆర్యవైశ్య మహాసభ నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు

కల్వకుర్తి, అక్టోబర్ 07 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రోత్సవాల భాగంగా రాష్ట్ర రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు వాసవీమాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు గావించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికి మంత్రితో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలతో పాటు పలువురు ప్రముఖులను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ సృష్టిలో భగవంతుడొక్కడే...ఆయనకు కులమత భేదాలు లేవు అందరు సమానమేనని మంత్రి పేర్కొన్నారు. మానవళి శ్రేయస్సు కోసమే ఆలయాల్లో పూజలు నిర్వహించడం. సృష్టిలో దైవానుగ్రహం లేనిదే చీమ కూడా కుట్టదన్నారు.నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రీక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లు తాయని మంత్రి పేర్కొన్నారు. సుఖమయమైన జీవితాన్ని మాన వులు అలవర్చుకోవాలని, అలాంటి జీవితం ఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యు లు, ఆర్యవైశ్య పట్టణ, మండల, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

విద్యలో సమూల మార్పుకు ప్రభుత్వం కృషి

- రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి

వెల్దండ, అక్టోబర్ 07 ప్రభాతవార్త: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశా లలను నిర్వీర్యం చేసి నిరుపేదలకు విద్య అందకుండా చేశారని, గురుకు లాలను ఏర్పాటు చేశారు కానీ విద్యార్థు లకు సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మాత్యులుపొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దుయ్యబట్టారు. వెల్దండ మండల కేంద్రంలో సాంఘీక, సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలలో రూ.1కోటి వ్యయంతో నిర్మించ నున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పాఠశాలలను సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, శాసనమండలి సభ్యులు కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో గత ప్రభుత్వంలో నిర్వీర్య మైన పలు శాఖలను సమీక్షించి ఒక గాడిన పెట్టారని, గత ప్రభుత్వంలో కేసీఆర్ అరచేతిలో వైకుంఠం చూపించారు కానీ ఏ ఒక్క పనులు కూడా పూర్తి ముందు చూపుతూ చేయలేక పోయారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని శాఖలతో సమీక్షించి లోటుపాట్లను గుర్తించి ప్రత్యేకమైన నిధులు కేటాయించి శాఖల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదప్రజల యొక్క అభివృద్ధితో పాటు విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని నేటి భారత పౌరు లుగా తీర్చిదిదే ందుకు ప్రభుత్వంకృషిచేస్తుందన్నారు. పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి విచ్చేసిన మంత్రికి ప్రిన్సిపాల్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, సీఐ విష్ణువర్ధన్, తహసీల్దార్ కార్తీక్‌కుమార్, మాజీ జిల్లా జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్,నాయకులు పర్వత్‌రెడ్డి,జయప్రకాష్, మట్ట వెంకటయ్య గౌడ్, వెంకట్‌రెడ్డి, పుల్లయ్య, కృష్ణ ముదిరాజ్, రషీద్, హామీద్, పోలే రాజు, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వం

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి

వనపర్తి రూరల్ అక్టోబర్ 07 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమ వారం పెద్దమందడి మండలం వెల్జూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకం రాయితీ సిలిండర్ల ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు ధృవ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ....10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు కావాలసిన చర్యలు చేపడుతూనే ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలను అందజేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్ రాయితీ సిలిండర్ల పంపిణీ 10 లక్షల ఆరోగ్య శ్రీ, రైతు రుణమాఫీ లను అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండగా నిలబడుతుందని ఎమ్మెల్యే, పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆడపడుచుల అభివృద్ధిని ధ్యేయంగా భావించిన రేవంత్ రెడ్డి సర్కార్ మహిళా సంఘాల బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. పాఠశాల విద్యార్థుల దుస్తుల తయారీ పావలా వడ్డీ రుణాలు, ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసే ఆర్టీసీ బస్సులలో సైతం మహిళలను భాగస్వామ్యం చేస్తుందని,ఐదేళ్లలో కోటి మంది మహిళలు కోటీశ్వరులుగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణబద్ధంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దసరా ఉంచి ప్రతి అన్నదాత అకౌంట్లో రైతు భరోసా డబ్బులను ప్రభుత్వం జమచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల్లోని ప్రతి సొంత ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు చేస్తామని ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే తయారు చేసి ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ప్రతి ఒక్కరిని గెలిపించి తనకు అండగా నిలవాలని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మనిషి ప్రజాప్రతినిధుడిగా ఎన్నికైతే అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండకుండా నిరాటంకంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ వెల్జూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి , బాలచంద్రయ్య , పెద్దమందడి అడ్డాకుల మండలాల అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరుల పాల్గొన్నారు.